శ్రీగణేశ శారదా గురుభ్యో నమః






దక్షిణామ్నాయ శృంగేరీ శారదా పీఠాధీశ్వరులు, జగద్గురువులు

**శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామివారి మరియు తత్కరకమల సంజాతులు**

**శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీమహాస్వామి వారి దివ్యానుగ్రహ ఆశీస్సులతో..**



**ప్రణవపీఠాధిపతి, త్రిభాషామహాసహస్రావధాని, సమర్థసద్గురువ్వులు,**

# బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు

**ది. 05-03-2019 మంగళవారం నుండి**

**ది. 05-04-2019 శుక్రవారం వరకు**

**గుంటూరు, సంపత్ నగర్, శ్రీ శారదాపరమేశ్వరీ దేవస్థానంలో**

**"సంపూర్ణ శ్రీమద్దేవీభాగవత మహా పురాణము" 32 రోజుల ప్రవచన సందర్భముగా**

# యజ్ఞప్రసాదము

**శ్రీ శృంగేరి శంకరమఠం**

# శ్రీ శారదా పరమేశ్వరీ దేవస్థానం

**సంపత్‌నగర్, గుంటూరు. ఫోన్ : 0863-2356444, 8977585444**

# సురభి స్తోత్రమ్ (గోమాతృ స్తోత్రము)

ఓం సురభ్యై నమః

**పురందర ఉవాచ :**

నమో దేవ్యై మహాదేవ్యై సురభ్యై చ  నమో నమః ।
గవాం బీజస్వరూపాయ నమస్తే జగదంబికే ॥ 1
నమో రాధాప్రియాయై చ పద్మాంశాయై నమో నమః ।
నమః కృష్ణప్రియాయై చ గవాం మాత్రే నమో నమః ॥ 2
కల్పవృక్షస్వరూపాయై సర్వేషాం సతతం పరే।
క్షీరదాయై ధనదాయై బుద్ధిదాయై నమో నమః ॥ 3
శుభదాయై సుభద్రాయై గోప్రదాయై నమో నమః ।
యశోదాయై కీర్తిదాయై ధర్మదాయై నమో నమః ॥ 4

ఈ స్తోతమును భక్తితో పఠించువారికి గోధనం, భూధనం వంటి సకల సంపదలు లభిస్తాయి. కీర్తి లభిస్తుంది. తీర్థయాత్రలు, యజ్ఞములు చేసిన ఫలితము లభిస్తుంది. ఈ లోకంలో సుఖాలను అనుభవించి శరీరము విడిచాక కృష్ణలోకం పొందుతారు. వారికి పునర్జన్మ ఉండదు.

# మంగళ చండీ స్తోత్రమ్

**మహాదేవ ఉవాచ**

రక్ష రక్ష జగన్మాతః! దేవి! మంగళ చండికే ।
హారికే విపదాంరాశేః హర్షమంగళకారికే ॥ 1
హర్షమంగళదక్షే చ హర్షమంగళదాయికే ।
శుభే మంగళదక్షే చ శుభే మంగళ చండికే ॥ 2

మంగళే మంగళార్హే చ సర్వమంగళ మంగళే ।
సతాం మంగళదేదేవి సర్వేషాం మంగళాలయే ॥ 3
పూజ్యే మంగళవారే చ మంగళాభీష్టదైవతే ।
పూజ్యే మంగళభూపస్య మనువంశస్య సంతతమ్ ॥ 4
మంగళాధిష్ఠాతృదేవి మంగళానాం చ మంగళే ।
సంసారమంగళాధారే మోక్షమంగళదాయిని ॥ 5
సారే చ మంగళాధారే పారే చ సర్వకర్మణామ్ ।
ప్రతిమంగళవారే చ పూజ్యే మంగాసుఖప్రదే ॥ 6
స్తోత్రేణానేన శంభుశ్చ స్తుత్వా మంగళచండికామ్ ।
ప్రతిమంగళవారే చ పూజాం దత్త్వా గతశ్శివః ॥ 7
ప్రథమే పూజితా దేవీ శివేన సర్వమంగళా ।
ద్వితీయపూజితా సా చ మంగళేన గ్రహేణ చ ॥ 8
తృతీయే పూజితా భద్రా మంగళేన నృపేణ చ ।
చతుర్థే మంగళే వారే సుందరీభిః ప్రపూజితా ॥ 9
పంచమే మంగళాకాంక్షి నరైర్మంగళ చండికా ।
పూజితా ప్రతివిశ్వేషు విశ్వేశపూజితా సదా ॥ 10
తతస్సర్వత్ర సంపూజ్యా బభూవ పరమేశ్వరీ ।
దేవైశ్చ మునిభిశ్చైవ మానవైర్మనుభిర్మునే ॥ 11

ఈ స్తోత్రమును భక్తితో చదివిన వారికి అన్ని మంగళములు కలుగును. అమంగళములు తొలగును. పుత్రపౌత్రాభివృద్ధి, దినదినాభివృద్ధి కలుగును.

# వసుంధరా స్తోత్రమ్

**ఓం హ్రీం శ్రీం క్లీం వసుధాయై నమః**

జయే జయే జలాధారే జలశీలే జలప్రదే ।
యజ్ఞసూకరజాయే త్వం జయం దేహి జయావహే ।
మంగళే మంగళాధారే మాంగళ్యే మంగళప్రదే ।
మంగళార్థం మంగళేశే మంగళం దేహి మే భవే ।
సర్వాధారే చ సర్వజ్ఞే సర్వశక్తి సమన్వితే ।
సర్వకామప్రదే దేవి సర్వేష్టం దేహి మే భవే ।
పుణ్యస్వరూపే పుణ్యానాం బీజరూపే సనాతని ।
పుణ్యాశ్రయే పుణ్యవతాం, ఆలయే, పుణ్యదే భవే ।
సర్వసస్యాలయే సర్వసస్యాఢ్యే సర్వసస్యదే ।
సర్వసస్య హరే కాలే సర్వసస్యాత్మికే భవే ।
భూమే భూమిపసర్వస్వే భూమిపాలపరాయణే ।
భూమిపానాం సుఖకరే భూమిం దేహి చ భూమిదే ।

ఈ స్తోత్రమును ఉదయము పూట లేచి శుచిగా పఠించే వారికి ఉన్నత పదవులు లభిస్తాయి. భూదాన ఫలితము లభిస్తుంది. పరుల భూమిని ఆక్రమించుకున్న పాపం నుంచి విముక్తి లభిస్తుంది. (కాని అటువంటి పాపము మరల మరల చేయరాదు.) భూమి మీద ఉంచకూడని వస్తువులు ఉంచిన పాపం తొలగిపోతుంది. అశ్వమేధ యాగముల వంటి యాగములు చేసిన ఫలితం లభిస్తుంది.

# అంబికా కవచము

దృష్ట్వా మనోరమా పుత్రమాశీర్భిశ్చాన్వమోదయత్ ।
అగ్రతస్తేఽ౨ంబికా పాతు పార్వతీ పాతు పృష్ఠతః ॥ 1
(పార్వతీ పార్శ్వయోః పాతు శివా సర్వత్ర సాంప్రతమ్)।
వారాహీ విషమే మార్గే దుర్గా దుర్గేషు కర్హిచిత్ ।
కాళికా కలహే ఘోరే పాతు త్వాం పరమేశ్వరీ ॥ 2
మండపే తత్ర మాతంగీ తథా సౌమ్యా స్వయంవరే ।
భవానీ భూపమధ్యే తు పాతు త్వాం భవమోచనీ ॥ 3
గిరిజా గిరిదుర్గేషు చాముండా చత్వరేషు చ ।
కామగా కాననేష్వేవం రక్షతు త్వాం సనాతనీ ॥ 4
వివాదే వైష్ణవీ శక్తి రవతాత్త్వాం రఘూద్వహ ।
భైరవీ చ రణే సౌమ్య శత్రూణాం వై సమాగమే ॥ 5
సర్వదా సర్వదేశేషు పాతు త్వాం భువనేశ్వరీ ।
మహామాయా జగద్ధాత్రీ సచ్చిదానందరూపిణీ ॥ 6

అంబికా కవచము ప్రయాణ సమయములో చదివిన వారికి ఎటువంటి ప్రమాదము ఉండదు. శత్రుభయము ఉండదు. అకాలమృత్యువు ఉండదు. అంతటా విజయం లభిస్తుంది. ఈ కవచం పిల్లల దగ్గర చదివితే, వారికి ఉన్న సకలదోషాలు తొలగిపోయి అభివృద్ధి కలుగుతుంది.

# ఇంద్రకృత లక్ష్మీస్తోత్రమ్

**పురందర ఉవాచ :**

నమః కమలవాసిన్యై నారాయణ్యై నమో నమః ।
కృష్ణప్రియాయై సతతం మహాలక్ష్మ్యై నమో నమః ॥ 1

పద్మ పత్రేక్షణాయై చ పద్మాస్యాయై నమో నమః ।
పద్మాసనాయై పద్మిన్యై వైష్ణవ్యై చ నమో నమః ॥ 2
సర్వసంపత్స్వరూపిణై సర్వారాధ్యై నమో నమః ।
హరిభక్తిప్రదాత్ర్యై చ హర్షదాత్ర్యై నమో నమః ॥ 3
కృష్ణవక్షఃస్థితాయై చ కృష్ణేశాయై నమో నమః ।
చంద్రశోభాస్వరూపాయై రత్నపద్మే చ శోభనే ॥ 4
సంపత్త్యధిష్ఠాతృదేవ్యై మహాదేవ్యై నమో నమః ।
నమో వృద్ధి స్వరూపాయై వృద్ధిదాయై నమో నమః ॥ 5
వైకుంఠే యా మహాలక్ష్మీ యాలక్ష్మీః క్షీరసాగరే ।
స్వర్గలక్ష్మీరింద్రగేహే రాజలక్ష్మీర్నృపాలయే ॥ 6
గృహలక్ష్మీశ్చ గృహిణాం గేహే చ గృహదేవతా ।
సురభిస్సాగరే జాతా దక్షిణా యజ్ఞకామినీ ॥ 7
అదితిర్దేవమాతా త్వం కమలా కమలాలయా ।
స్వాహా త్వం చ హవిర్దానే కవ్యదానే స్వధా స్మృతా ॥ 8
త్వం హి విష్ణుస్వరూపా చ సర్వాధారా వసుంధరా ।
శుద్ధసత్త్వస్వరూపా త్వం నారాయణపరాయణా ॥ 9
క్రోధహింసావర్జితా చ వరదా శారదా శుభా ।
పరమార్థప్రదా త్వం చ హరిదాస్యప్రదా పరా ॥ 10
యయా వినా జగత్సర్వం భస్మీభూతమసారకమ్ ।
జీవన్మృతం చ విశ్వం చ శశ్వత్సర్వం యయా వినా ॥ 11
సర్వేషాం చ పరా మాతా సర్వబాంధవరూపిణీ ।
ధర్మార్థకామమోక్షాణాం త్వం చ కారణరూపిణీ ॥ 12

యథా మాతా స్తనాంధానాం శిశూనాం శైశవే సదా ।
తథా త్వం సర్వదా మాతా సర్వేషాం సర్వరూపతః ॥ 13
మాతృహీనస్స్తనాంధస్తు స చ జీవతి దైవతః ।
త్వయా హీనా జనః కోఽపి న జీవత్యేవ నిశ్చితమ్ ॥ 14
సుప్రసన్నస్వరూపా త్వం మాం ప్రసన్నా భవాఽంబికే ।
వైరిగ్రస్తం చ విషయం దేహి మహ్యం సనాతని ॥ 15
అహం యావత్త్వయా హీనో బంధుహీనశ్చ భిక్షుకః ।
సర్వసంపద్విహీనశ్చ తావదేవ హరిప్రియే ॥ 16
జ్ఞానం దేహి చ ధర్మం చ సర్వసౌభాగ్యమీప్సితమ్ ।
ప్రభావం చ ప్రతాపం చ సర్వాధికారమేవ చ ॥ 17
జయం పరాక్రమం యుద్ధే పరమైశ్వర్యమేవ చ ।
ఇత్యుక్త్వా చ మహేంద్రశ్చ సర్వైస్సురగణైస్సహ ॥ 18

ఈ స్తోత్రం చదివితే అన్ని సంపదలు కలుగుతాయి. దారిద్ర్యం తొలగిపోతుంది. సమయమునకు సహాయం చేసేవారు లభిస్తారు.

## దేవసేనా స్తోత్రము

నమో దేవ్యై మహాదేవ్యై సిద్ధ్యై శాంత్యై నమో నమః । 1
శుభాయై దేవసేనాయై షష్ఠ్యై దేవ్యై నమో నమః ।
వరదాయై పుత్రదాయై ధనదాయై నమో నమః ॥ 2
సృష్ట్యై షష్ఠాంశరూపాయై సిద్ధాయై చ నమో నమః ।
సుఖదాయై మోక్షదాయై షష్ఠ్యై దేవ్యై నమో నమః ॥ 3
మాయాయై సిద్ధయోగిన్యై షష్ఠీదేవ్యై నమో నమః ।
సారాయై శారదాయై చ పరాదేవ్యై నమో నమః ॥ 4

బాలాధిష్ఠాతృదేవ్యై చ షష్ఠీదేవ్యై నమో నమః ।

కల్యాణదాయై కల్యాణ్యై ఫలదాయై చ కర్మణామ్ ॥ 5

ప్రత్యక్షాయై స్వభక్తానాం షష్ఠ్యై దేవ్యై నమో నమః ।

పూజ్యాయై స్కందకాంతాయై సర్వేషాం సర్వకర్మసు ॥ 6

దేవరక్షణకారిణ్యై షష్ఠీదేవ్యై నమో నమః ।

శుద్ధసత్త్వస్వరూపాయై వందితాయై నృణాం సదా ॥ 7

హింసాక్రోధవర్జితాయై షష్ఠీదేవ్యై నమో నమః ।

ధనం దేహి ప్రియాం దేహి పుత్రం దేహి సురేశ్వరి ॥ 8

మానం దేహి జయం దేహి ద్విషో జహి మహేశ్వరి ।

ధర్మం దేహి యశో దేహి షష్ఠీదేవ్యై నమో నమః ॥ 9

దేహి భూమిం ప్రజాం దేహి విద్యాం దేహి సుపూజితే ।

కల్యాణం చ జయం దేహి షష్ఠీదేవ్యై నమో నమః ॥ 10

ఈ స్తోత్రము పిల్లల వద్ద చదివితే బాలారిష్టాలు దాటి, వారు ఆయురారోగ్యాలు పొందుతారు. శత్రుపీడ తొలగుతుంది. బాలబాలికలకు శుభము కలుగుటకు ఇంతకు మించి ఉత్తమ స్తోత్రము మరొకటి లేదు. చిన్నపిల్లల మానసికపు ఒత్తిడి తొలగుతుంది. విద్యాభివృద్ధి కలుగుతుంది.

## సరస్వతీ కవచము

సరస్వతీం శుక్లవర్ణాం సస్మితాం సుమనోహరామ్ । 1

కోటిచంద్రప్రభాముష్టపుష్ట శ్రీయుక్తవిగ్రహామ్ ।

వహ్నిశుద్ధాంశుకాధానం వీణాపుస్తకధారిణీమ్ ॥ 2

రత్నసారేంద్ర నిర్మాణ నవభూషణ భూషితామ్ ।

ఓం శ్రీం హ్రీం సరస్వత్యై స్వాహా శిరో మే పాతు సర్వతః ॥ 3

శ్రీం వాగ్దేవతాయై స్వాహా ఫాలం మే సర్వదాఽవతు ।
ఓం హ్రీం సరస్వత్యై స్వాహేతి శ్రోత్రే పాతు నిరంతరమ్ ॥ 4
ఓం శ్రీం హ్రీం
భగవత్యై సరస్వత్యై స్వాహా నేత్రయుగ్మం సదాఽవతు ॥ 5
ఐం హ్రీం వాగ్వాదిన్యై స్వాహా నాసాం మే సర్వదాఽవతు ।
ఓం హ్రీం విద్యాధిష్ఠాతృదేవ్యై స్వాహా చౌష్ఠం సదాఽవతు ॥ 6
ఓం శ్రీం హ్రీం బ్రాహ్మ్యై స్వాహేతి దంతపంక్తిం సదాఽవతు ।
ఐమిత్యేకాక్షరో మంత్రో మమ కంఠం సదాఽవతు ॥ 7
ఓం శ్రీం హ్రీం పాతు మే గ్రీవాం స్కంధౌ మే శ్రీం సదాఽవతు।
ఓం హ్రీం విద్యాధిష్ఠాతృదేవ్యై స్వాహా వక్షస్సదాఽవతు ॥ 8
ఓం హ్రీం విద్యాధిస్వరూపాయై స్వాహా మే పాతు నాభికామ్ ।
ఓం హ్రీం క్లీం వాణ్యై స్వాహేతి మమ హస్తౌ సదాఽవతు ॥ 9
ఓం సర్వవర్ణాత్మికాయై పాదయుగ్మం సదాఽవతు ।
ఓం వాగధిష్ఠాతృదేవ్యై స్వాహా సర్వం సదాఽవతు ॥ 10
ఓం సర్వకంఠవాసిన్యై స్వాహా ప్రాచ్యాం సదాఽవతు ।
ఓం సర్వజిహ్వాగ్రవాసిన్యై స్వాహాఽగ్నిదిశి రక్షతు ॥ 11
ఓం ఐం హ్రీం క్లీం సరస్వత్యై బుధజనన్యై స్వాహా ।
సతతం మంత్రరాజోఽయం యం దక్షిణేమాం సదాఽవతు ॥ 12
ఐం హ్రీం శ్రీం త్ర్యక్షరో మంత్రో నైరృత్యాం సర్వదాఽవతు ।
ఓం ఐం జిహ్వాగ్రవాసిన్యై స్వాహా మాం వారుణేవతు ॥ 13
ఓం సర్వాంబికాయై స్వాహా వాయవ్యే మాం సదాఽవతు ।
ఓం ఐం శ్రీం క్లీం గద్యవాసిన్యై స్వాహా మాముత్తరేఽవతు ॥ 14

ఓం ఐం సర్వశాస్త్రవాసిన్యై స్వాహైశాన్యాం సదాఽవతు ।
ఓం హ్రీం సర్వపూజితాయై స్వాహా చోర్ధ్వం సదాఽవతు ॥ 15
ఓం హ్రీం పుస్తకవాసిన్యై స్వాహాఽధో మాం సదాఽవతు ।
ఓం గ్రంథబీజస్వరూపాయై స్వాహా మాం సర్వతోఽవతు ॥ 16
ఇతి తే కథితం విప్ర బ్రహ్మమంత్రౌఘవిగ్రహమ్ ।
ఇదం విశ్వజయం నామ కవచం బ్రహ్మరూపకమ్ ॥ 17
పురా శ్రుతం ధర్మవక్త్రాత్పర్వతే గంధమాదనే ।
తవ స్నేహాన్మయాఖ్యాతం ప్రవక్తవ్యం న కస్యచిత్ ॥ 18
గురుమభ్యర్చ్య విధివద్వస్త్రాలంకారచందనైః ।
ప్రణమ్య దండవద్భూమౌ కవచం ధారయేత్సుధీః ॥ 19
పంచలక్షజపేనైవ సిద్ధం తు కవచం భవేత్ ।
యది స్యాత్సిద్ధకవచో బృహస్పతిసమో భవేత్ ॥ 20

ఈ సరస్వతీ కవచాన్ని రోజూ మూడు పూటలా పారాయణ చేస్తే జ్ఞానం కలుగుతుంది. తన జీవితంలో 5 లక్షల పారాయణ చేసినవాడు బృహస్పతితో సమానుడౌతాడు. ఈ కవచం అక్షరాభ్యాస సమయంలో పారాయణ చేయిస్తే, పిల్లలకు మంచి విద్య లభిస్తుంది.

## కుజ స్తోత్రమ్

**విష్ణోర్వరాహ రూపస్య పత్నీసా శ్రుతి సమ్మతా ।**
**తత్పుత్రో మంగళో జ్ఞేయో ఘటేశో మంగళాత్మజః ।**

ఈ స్తోత్రమును భక్తితో పారాయణ చేయువారికి కుజ దోషములు తొలగిపోవును. భూమికి సంబంధించిన ఇబ్బందులు తొలగిపోయి శుభములు కలుగును. అప్పులన్నీ తీరిపోవును.

# నాగదోష పరిహార స్తోత్రమ్

యోగినో విశ్వపూజ్యస్య జరత్కారుప్రియా తతః ।
జరత్కారుర్జగద్గౌరీ మనసా సిద్ధయోగినీ ॥ 1
వైష్ణవీ నాగభగినీ శైవీ నాగేశ్వరీ తథా ।
జరత్కారుప్రియాఽఽస్తీకమాతా విషహరేతి చ॥ 2
మహాజ్ఞానయుతా చైవ సా దేవీ విశ్వపూజితా ।
ద్వాదశైతాని నామాని పూజాకాలే తు యః పఠేత్ ॥ 3
తస్య నాగభయం నాస్తి తస్య వంశోద్భవస్య చ ।
నాగభీతే చ శయనే నాగగ్రస్తే చ మందిరే ॥ 4
నాగక్షోభే మహాదుర్గే నాగవేష్టితవిగ్రహే ।
ఇదం స్తోత్రం పఠిత్వా తు ముచ్యతే నాత్ర సంశయః ॥ 5
నిత్యం పఠేద్ యఃతం దృష్ట్వా నాగవర్గః పలాయతే ।
దశలక్షజపేనైవ స్తోత్రసిద్ధిర్భవేన్నృణామ్ ॥ 6
స్తోత్రసిద్ధిర్భవేదస్య స విషం భోక్తుమీశ్వరః ।
నాగైశ్చ భూషణం కృత్వా స భవేన్నాగవాహనః ॥ 7
నాగాసనో నాగతల్పో మహాసిద్ధో భవేన్నరః ।
అంతే చ విష్ణునా సార్ధం క్రీడత్యేవ దివానిశమ్ ॥ 8

## నాగదేవతా నామములు

ఓం జరత్కారు ప్రియాయై నమః

ఓం జగద్గౌర్యై నమః

ఓం సిద్ధయోగిన్యై నమః

ఓం నాగభగిన్యై నమః

ఓం నాగేశ్వర్యై నమః

ఓం విషహారాయై నమః

ఓం జరత్కారవే నమః

ఓం మనసాయై నమః

ఓం వైష్ణవ్యై నమః

ఓం శైవ్యై నమః

ఓం ఆస్తీకమాత్రే నమః

ఓం మహాజ్ఞానయుతాయై నమః

ఈ స్తోత్రమునుగాని, లేదా నామమంత్రములను గాని పూజా సమయంలో పఠిస్తే నాగభయాలు తొలగిపోతాయి. నిద్రించేటప్పుడు చదువుకొంటే నాగభీతి ఉండదు. రోజుకు మూడుసార్లు చదువుకొనేవారి నాగదోషాలన్నీ నశిస్తాయి. భయంకర నాగాపచారాలు ఈ స్తోత్రం నిత్యం చదివే వారికి తొలగిపోతాయి.